నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 10 సెప్టెంబర్ 2024 | పేజీలు 8




### శ్రీశైలంలో విభూతి ధారణ
# పున: ప్రారంభం

- కోవిడ్ కారణంగా నిలుపుదల చేసిన సంప్రదాయాన్ని ప్రారంభించిన ఈవో పెద్దిరాజు

**శ్రీశైలం, మేజర్ న్యూస్:** శ్రీశైల ఆలయంలోకి ప్రవేశించే భక్తులకు విభూతిధారణ చేయించే సంప్రదాయాన్ని దేవస్థానం సోమవారం నుంచి పునః ప్రారంభించింది.గతంలో అమలులో ఉన్న ఈ కార్యక్రమం కోవిడ్ సమయములో నిలుపుదల చేయడం జరిగింది.కాగా ఆలయ మిగతా 2లో

### శ్రీశైలం డ్యాంకు కొనసాగుతున్న
# వరద నీరు



- 5 గేట్ల ద్వారా 1,36,245 క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదల

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం డ్యాంకు వరద నీటి ప్రవాహం కొనసాగుతుంది.జూరాల సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2,45,888 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైల డ్యామ్ కు చేరింది.డ్యాం 8 గేట్లలో మూడు గేట్లు మూసివేసి 5 గేట్ల ద్వారా నాగార్జునసాగర్కు 1,36,245 క్యూసెక్కులు,కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 31,094 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ విద్యుత్ కేంద్రాల ద్వారా 37,116 క్యూసెక్కులు మొత్తంగా 2,04,455 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 883.40 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 206.5365 టీఎంసీలుగా నమోదైంది.

### ఐదేళ్ల వైసీపీ పాలన
## టెర్రరిస్టు పాలనను
# తలపించింది
### మంత్రి బి.సి



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి

- చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు ఏడాది పూర్తి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** గత ఐదు సంవత్సరాలు వైసీపీ పాలన టెర్రరిస్టు పాలనను తలపించేదిగా ఉందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారంనాడు స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా పాలన చేశారని నీతి నిజాయితీ , చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకతలు అని అందుచేతనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరూ ఖండించారన్నారు. దేశ వ్యాప్తంగా వారికి మద్దతు పలికారని గుర్తు చేశారు. వారు విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడకు చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగరణ చేసి స్వాగతం పలకడం జరిగిందన్నారు. అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదన్నారు. చంద్రబాబు నేరఘటనలో భాగస్వామ్యం మిగతా 2లో

- ఎమ్మిగనూరు ప్రాంతమంతా నిమజ్జన వేడుకలు
- మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు
- యువతి, యువకుల కోలాహలం
- బందోబస్తు మధ్యన ఊరేగింపు

### విఘ్నరాయ...
# వెళ్లి రమ్ము



నిమజ్జనం చేస్తున్న దృశ్యం



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** మాకున్న విఘ్నాలన్నీ తొలగించడానికి వచ్చావు.. మా పూజలు అందుకున్నావు, మాలో భక్తి పారవశ్యాన్ని నింపావు.. మూడురోజులు ముచ్చట గొలిపావు ఓ విగ్నరాయ ఇక వెళ్లి రమ్ము అంటూ వినాయక నియజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సోమవారం ఎమ్మిగనూరు ప్రాంతంలో అన్ని చోట్ల నిమ్మాదిగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది, పట్టణంలో కొలువు దీరిన గణపయ్యలు 150 మొత్తం తుంగబద్ర దిగువ కాలువలో నిమజ్జనం చేవారు. ఈ వేడుకల్లో యువతి, యువకులు జై జై గణేషా, మిగతా 2లో

### ప్రజా విజ్ఞప్తులకు నాణ్యమైన
# పరిష్కారం చూపండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అర్జీలను నిర్ణీత కాల పరిమితిలోగా అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మిగతా 2లో



ప్రజ ల అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

### విచారణ జరిపి
# చట్టపరంగా న్యాయం చేస్తాం

– జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించానలి పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశించారు. సోమవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల మిగతా 2లో



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ జి.బిందుమాధవ్

## శ్రీశైలంలో విభూతి ధారణ పున: ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

సంస్కృతీ సంప్రదాయాలపై భక్తులందరికీ మరింత అవగాహన కల్పించాలనేసంకల్పముతో ఈ విభూతిధారణ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టడం జరిగింది.దర్శనం క్యూకాంప్లెక్సు దగ్గర ఈ విభూతిధారణను దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నుదుట బొట్టు పెట్టుకోవడం అనేది మన సనాతన సంప్రదాయమన్నారు.ఎంతో విశిష్టమైన మన ఆర్ష సంస్కృతికి ఇది ప్రతీకగానిలుస్తుందన్నారు. అందుకే ఆలయ ప్రవేశం చేసేవారందరూ తప్పనిసరిగా నుదుట బొట్టును ధరించేందుకు వీలుగా ఈ విభూతిధారణ తిరిగి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్.వీరయ్యస్వామి, సహాయ కార్యనిర్వహణాధికారులు ఎం.హరిదాసు, ఐ.ఎన్.వి. మోహన్, ప్రజా సంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు, పర్యవేక్షకులు టి.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా విజ్ఞప్తులను నాణ్యమైన

## పరిష్కారం చూపండి

(మొదటిపేజీ తరువాయి)

స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన వినతులపై మరింత ఏకాగ్రతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా వేదికలో 187మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అర్జీలు సమర్పించారు.

### విచారణ జరిపి చట్టపరంగా

## న్యాయం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వినతులు అందించారు. ప్రజల సమస్యలను ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడారు. మొత్తం 91ఫిర్యాదులు వచ్చాయి.

- నా మొబైల్ హ్యాక్ నుంచి రూ.5లక్షలు ఆన్‌లైన్ ఫ్రాడ్ చేశారని, తనకు న్యాయం చేయాలని ఎమ్మిగనూరు మండలం కొటేకల్లు గ్రామానికి చెందిన ఇబ్రహీం ఫిర్యాదు చేశారు.
- తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.5లక్షలు తీసుకొ మోసం చేశారని వివేకనగర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు.
- వరిధాన్యం కొనుగోలు చేసిన జి.సింగవరం గ్రామానికి చెందిన మల్లికార్జునశెట్టి నాలుగేళ్లుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కర్నూలుకు చెందిన రవికుమార్ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టపరంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ గుణశేఖర్‌బాబు పాల్గొన్నారు.

### బనగానపల్లె పట్టణాన్ని

## సుందరంగా తీర్చిదిద్దుతాం : మంత్రి బి.సి

**బనగానపల్లె మేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమ వారం పట్టణంలోని పాత రైస్ మిల్ , ఆస్థానం తదితర ఏరియాల్లో ఆయన పర్య టించారు. ఆస్థానం వద్ద రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఆయన వెంటనే డి.ఈ నాగశ్రీనివాసులతో చర్చించి దాదాపు 35లక్షల అంచనాతో రోడ్డు నిర్మిస్తానన్నారు. అలాగే పూల అంగళ్ల వద్ద డ్రైనేజి సమస్య పరిష్కారం కోసం తాను గతంలో నిర్మించిన చిన్నపాటి రోడ్డును కూడా బ్లాక్ చేయడంతో పునః రుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. అలాగే పాత రైస్‌మిల్ వద్ద వెళ్లడానికి అవకాశం లేకుండా గోఓడ నిర్మించడంతో గోడను తొలగించి తనకు ఫోటోలు పంపా లని అధికారులను ఆదేశించారు. బనగానపల్లె పట్టణాన్ని అన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దు తామని గతంలో కూడా పట్టణ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చానని ఆయన గుర్తు చేశారు.



రోడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

### ఐదేళ్ల వైసీపీ పాలన

## టెర్రరిస్టు పాలనను తలపించింది : మంత్రి బి.సి

(మొదటిపేజీ తరువాయి)

కనిపించడం లేదని రికార్డులు పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితునిగా చేర్చినట్లు స్పష్టంగా ఉందని అరెస్టు చేయడానికి ముందు మాత్రమే ఆయన పేరు నమోదు చేశారని అన్న హైకోర్టు వ్యాఖ్యలను గుర్తు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చలేని చంద్రబాబుపై జగన్ తప్పుడు కేసులతో అరెస్టు చేసి ఏడాది పూర్తి అవుతుందని గుర్తు చేశారు. యావత్తు తెలుగు జాతి మరిచిపోలేని బ్లాక్ డే అన్నారు. తప్పు చేయకపోయినా అవినీతికి పాల్పడినట్లు ఆధారం లేకపోయినా అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. జగన్ డైరెక్షన్‌తో 2023 డిసెంబర్ 9న చంద్రబాబును నాటి డి.ఐ.జి కొల్లి రఘురామిరెడ్డి వేలాది మంది పోలీసులను తరలించి అరెస్టు చేసినట్లు రోడ్లమీదికి వచ్చిన ప్రజలపై కూడా లాఠీచార్జ్‌లు జరిగాయన్నారు. స్కిల్ డెవెలప్‌మెంట్ కేసులో మొదట 3000వేల కోట్ల అవినీతి అని మరోసారి 300కోట్లు అని తరువాత 30కోట్లు అని చివరకు 3పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేకపోయారని ఆయన అన్నారు. 53రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో వేధింపులకు గురిచేశారని తెలిపారు. వైసీపీ అవినీతి అరాచకాలకు అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు వైసీపిని 11 సీట్లకే పరిమితం చేస్తూ తీర్పు ఇచ్చారని చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి పట్టం కట్టారని తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబుపై 12కు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలధిపతి కొల్లి రఘురామిరెడ్డి, చంద్రబాబు, లోకేష్‌ను వేధించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. ఏదీ ఏమైనా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వృద్ధాప్య ఫించన్‌ను 4వేలకు పెంచడం 16,347 ఉద్యోగాలతో మెగా డి.ఎస్.సి మరియు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ శరవేగంగా రాజధాని అమరావతి , పోలవరం నిర్మాణం, ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొవడంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుల క్రిష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### వైద్యురాలు డాక్టర్ భావన రెడ్డి

**బండిలఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** గర్భిణి స్త్రీలు పౌష్టికాహారం తీసుకుని, వైద్య సలహాలు పాటించడం ద్వారా పుట్టబోయే బిడ్డతో పాటు తల్లి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారని వైద్యాధికారిణి డాక్టర్.భావన రెడ్డి అన్నారు.ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణి స్త్రీలకు సోమవారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.భావన రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని అన్నారు.గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, ఆరోగ్య ఆసరా, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ప్రభుత్వం ద్వారా కలిగే



ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలతో పుట్టిన బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని బాలింతలకు సూచించారు. ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. సోమవారం నిర్వహించిన వైద్య సేవల కార్యక్రమంలో 44 మంది గర్భిణీలకు పరీక్షల నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రజియా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్‌లో

## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**నంద్యాలటౌన్, మేజర్‌న్యూస్:** పట్టణం లోని ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి వినాయక చవితి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు ఎంతో ఘనంగా పూజలు నిర్వహించారు.మూడవరోజు సోమవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూపల్లె కళ్యాణ్ కుమార్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మన భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను నేర్చుకుంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తమ నృత్యాలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నిర్మల దేవి , ఏవో రమణ , తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న కళ్యాణ్ కుమార్ రెడ్డి

### ఆంజనేయస్వామి

## దేవాలయ భూమిని కాపాడండి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆంజనేయస్వామి దేవాలయం మాన్యం భూమిని ఆక్రమణ దారులనుంచి కాపాడాలని ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు ఎస్ఎన్ మాబువలి, కౌలుట్లయ్య, మాజీసర్పంచ్ రంగుమని, గోవిందు, మండల టీడీపీ ప్రదానకార్యదర్శి తిరుపతయ్యనాయుడు మాట్లాడుతూ ఆంజనేయస్వామికి కి సర్వే నెం 524/ఏ లో 1-67 ఎకరాలు, 819/ఏ నందు 12.85 ఎకారల దేవాలయ మాన్యం భూమి ఉం దన్నారు. ఈ భూమిని గత కొన్ని ఏళ్లుగా ఇతరులు ఆక్రమించి దేవాలయం కు దూపదీప నైవేద్యాలు కూడా చూడటం లేదని తహసీల్దార్ వారు తెలిపారు. కావున దేవాలయశాఖ అధికారులు మాన్యం భూమిని స్వాధీనం చేసుకొని అక్రమంగా చేయించు కున్న పట్టాదారు పాసు పుస్తకాలను రద్దు చేయాలని వారు కోరారు. తహసీల్దార్ కుమారస్వామి విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెలతానని హామీ ఇచ్చినట్లు పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు.

# విఘ్నరాయ .. వెళ్లి రమ్మ




మల్లెల సేవలు

(మొదటిపేజీ తరువాయి)

జయములివ్వు బొజ్జగణేషా అంటూ చిందులేస్తూ గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో పట్టణం మారుమ్రోగి పోయింది. ఎక్కడ కొలువైవు దీరినా ప్రదానంగా శివ, సోమప్ప, వైఎస్ఆర్, ఓంశాంతి, అన్నమయ్య కూడళ్ల నుండి భక్తులకు దర్శన బాగ్యం కలిగిస్తూ కంటికి విద్యుత్ కాంతులు, బాణసంచా పేళ్లులు, డప్పులుతో ఊరేగింపు చేపట్టారు. వరసగా వస్తున్న వినాయక మండలి వినాయకులను పేరుపేరున ఎమ్మిగనూరు వినాయక మండలి వారు వివరిస్తూ గణనాథులను సాగనంపారు. ఎంతో కోలాహలంగా నిమజ్జనానికి బయలు దేరిన వినాయకుల విగ్రహాలు బారీ ఎత్తున తుంగభద్ర దిగువ కాలువలో క్రేన్లు సహకారంతో నిమజ్జనం చేపట్టారు. సోమప్పకూడ లిలో వినయక మండలి పెద్దలు సంయుక్త జ్యోతి ప్రజ్వలన చేపట్టిన అనంతరం చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కొన్ని చోట్ల ఉట్టికొట్టే కార్యక్రమం, మరీ కొన్నచోట్ల లడ్డూ వేళాలు , రంగులహోలీ, తదితరాలుగా సంబరాలు అంబరాన్నీ అంటించారు. వినాయక మండలి ఆద్వర్యంలో నిర్వహించిన బాణసంచా ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. నిమజ్జనం సందర్భంగా ఎక్కడనూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పి శ్రీనివాస ఆచార్, సిఐలు సురేంద్రరెడ్డి, విక్రమసింహాలు చర్యలు చేపట్టారు. మున్సిపల్, అగ్నిమాపక సిబ్బంది కూడా నిమజ్జనం కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

### రస్నా, మంచినీరుఅందించిన మల్లెల సేవ

హిందూ, ముస్లీం, క్రిస్టియన్ బాయి బాయి అంటూ ఈ వేడుకల్లో ఏదోరంగా సేవ చేస్తూ పాలు పంచుకున్నారు. సోమవారం వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ప్రతి ఏటా మాదిరిగానే మల్లెల గ్రూప ఆదినేత మల్లెల ఆల్‌ఫ్రేడ్‌రాజు, మిత్రబృందం దయాసాగర్‌లతో పాటు ముస్లీ సోదరులు సేవా కార్యక్రమంలో పాలుపంచుకుని వినాయకు భక్తులకు రస్నా, తాగునీరు ఏర్పాట్లను వైఎస్ఆర కూడలి నందు ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంతా మతసామరస్యాన్ని కాపాడుతూ పండ గల వేళ కలిసిపోవడం ఓ శుభపరిణామంగా ఉంటుందని మల్లెల ఆల్‌ప్రేడ్ రాజు పేర్కొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు

# మహానంది క్షేత్రానికి ట్రాక్టర్ విరాళం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రానికి ట్రాక్టర్ , ట్రాలీని విరాళంగా అందజేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు మహానంది దేవస్థానం ఈవో బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన ఎస్‌బిఐ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ బ్యాంక్ నుంచి ట్రాక్టర్‌ను బహుకరించాలని వారు కోరారు. దేవస్థానానికి శానిటేషన్‌కు ట్రాక్టర్ అవసరమని సహకరించాలని కోరగా బ్యాంక్ అధికారులు సిఎస్ఆర్ ఫండ్ నుంచి రూ. 10.50 లక్షల విలువ చేసే ట్రాక్టర్‌ను, ట్రాలీని అందజేసినట్లు వారు తెలిపారు. ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ పటేల్ కర్నూలుకు వచ్చారని, ఆయన ద్వారా ట్రాక్టర్ తాళాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్



మహానంది దేవస్థానం ఈవోకు ట్రాక్టర్ తాళమును అందజేస్తున్న ఎస్‌బిఐ అధికారులు

మేనేజర్ సంజయ్‌కుమార్, అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీస్ డిప్యూటి జనరల్ మేనేజర్ దినేష్ గులాటి, రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాశ్, చీఫ్ జనరల్ మేనేజర్ రాఘవ యాదవ్, ఎఇఓ మదు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు వైద్య సహాయం అందేలోపు ప్రథమచికిత్స




అందించేలా ప్రతి ఒక్కరూ ప్రథమచికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సెట్కూరు సీఈవో దీప్తి అన్నారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా సోమవారం నగరంలోని కేవీఆర్ ప్రభుత్వ డిగీ కళాశాలలో ప్రతమ చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాయపడిన వారికి చికిత్స అందేలోపు వారికి ప్రథమచికిత్స అందిస్తే వారిని ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ప్రథమ చికిత్సపై అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ దేవికారాని, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ


చెక్కును అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గడివేముల మండలంలోని ఓండుట్ల గ్రామంలో టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన రవీంద్రరడ్డి, వెంకటరమణకు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి రూ. 50వేల చెక్కును అందజేశారు. సోమవారం తన నివాసంలో బాధితులకు వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పంపిన చెక్కులను కాటసాని రాంభూపాల్‌రెడ్డి అందించారు.

## బాపులదొడ్డిలో వినాయకుని లడ్డూ రూ.40వేలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** పెద్దకడుబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో సోమవారం వినాయక మండపం వద్ద వినాయక మిత్ర మండలి సభ్యులు వినాయక చేతిలో ఉన్న లడ్డూను వేలాం వేయగా అందులో అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు మహదేవ్ తోపాటు మరికొందరు పాల్గొనగా అందులో మాజీ ఎంపిటిసి మహదేవ్ లడ్డూ నురూ40వేలుకు వేలాంపాటపాడి లడ్డూను దక్కించు కున్నారు న్నారు. వేలాంపాటలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో అర్జీలు పరిష్కరించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ రామలింగేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి 18అర్జీలు వచ్చాయి. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కమిషనర్ వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎస్ఈ వేణుగోపాల్, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఐ జునైద్, కార్యదర్శి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, డీపీవో ఉమేష్ పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే తనయుడు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ నూతన డీఎస్పీ వెంకటరామయ్యను పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి తనయుడు భాస్కర్‌రెడ్డి, సీపీం


డీఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

మండల కార్యదర్శి రంగారెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు, శాంతిభద్రతలకు విఘాలం కలిగిన వంఎటనే రాజకీయ పార్టీ నాయకులు మా దృష్టికి తీసురావాలన్నారు. తాము వెంటనే పరిష్కరిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని విధాలుగా ప్రజలు సహకరించాలని కోరారు.

### నేషనల్ అంబేద్కర్ సేన ఏపీ కో- కన్వీనర్ గా జనార్ధన్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నేషనల్ అంబేద్కర్ సేన ఏపీ స్టేట్ కో-కన్వీనర్ గా సున్నిపెంటకు చెందిన ఏకుల జనార్దన్ రావును నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం జనార్దన్ రావు మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాల సాధనకు తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దళితుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తానన్నారు. తనని ఎన్నుకున్నందుకు అంబేద్కర్ సేన ఆల్ ఇండియా ప్రెసిడెంట్,సెక్రెటరీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# క్రైం స్పాట్

## ట్రాక్టర్ ఢీకొని వివాహిత మృతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్ బండ గ్రామంలో సోమవారం ట్రాక్టర్ ఢీ కొన్న ప్రమాదంలో బోయ జయశ్రీ(29) అనే వివాహిత మృతి చెందింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు ఐరన్ బండ గ్రామానికి చెందిన బోయ జయశ్రీ సోమవారం ఉదయం గొల్ల పద్మావతి అనే మహిళలో కలిసి వలిబాషా అనే రైతు వేరుశనగ పొలంలో కూలీ పని చేసేందుకు వెలుతుండగా మార్గమధ్యం ఆంజినేయస్వామి రస్తా, ముల్ల చిన్నవలి కి చెందిన పొలం దగ్గర వెనుక వైపు నుంచి అతివేగంగా ఆజాగ్రత్తగా ట్రాక్టర్ వచ్చి బోయ జయశ్రీని ఢీ కొన్నది. దీంతో జయశ్రీ ఎగిరి రోడ్డు లో పడిపోయింది. దీన్ని గమనించిన అక్కడి చుట్టుపక్కల వారు గాయాల పాలైన జయశ్రీ దగ్గర వెళ్లి చూడాగా తలకు తీ ప్రగాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా చెవి, ముక్కు నుంచి రక్తం కారడంతో మార్గ మధ్యంలో మృతి చెందింది. మృతురాలికి భర్త ముగ్గురు సంతానం ఉన్నారు. అజాగ్రత్తగా అతి వేగంగా ట్రాక్టర్ నడిపి తన భార్య మృతి కి కారణం అయిన ముల్ల చిన్నపలి కుమారుడైన ముల్ల బాబుబాషా పై కేసు నమోదు చేయాలని మృతురాలి భర్త బోయ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

## అల్లు గుండులో వర్షానికి మట్టి మిద్దె కూలింది

### కుటుంబ సభ్యులందరూ సురక్షితం - దాదాపు లక్ష ఆస్తి నష్టం

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్లు గుండు గ్రామంలో గత పది రోజులుగా కురిసిన వర్షాలకు హనీఫ్ కు చెందిన మట్టి మిద్దె కూలి క్రింద పడడంతో టీవీ, ఫ్రిడ్జ్, ఆహార ధాన్యాలు, వంట సామాగ్రి, అంతా మట్టి కింద కూలిపోయి దాదాపు లక్ష రూపాయలకు పై గానే నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుని ఆదుకోవాలని కోరారు.



## మాజీ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ మృతి


నివాళులర్పిస్తున్న గౌరు దంపతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ పలుచాని జనార్ధన్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. జనార్ధన్‌రెడ్డి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ

### అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని బి.సి. బాలికల వసతి గృహాన్ని సోమవారం కర్నూలు రూరల్ అసిస్టెంట్ బీ.సి. వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు . బాలికల వసతి గృహంలోని విద్యార్థినీలతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల వసతి గృహ అధికారిణి శైలజ బాలికల వసతి గృహాన్ని తీర్చిదిద్దడంలో మంచి పేరు తెచ్చారన్నారు. వసతి గృహంలోని పదవ తరగతి విద్యార్థినీలు 2023- 2024 సంవత్సరానికి గాను వంద శాతం ఉత్తీర్ణత సాధించారని వారు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసిన వసతి గృహ అధికారిణి శైలజను శ్రీనివాసులు అభినందించారు. వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన 1989బి90 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల బాలికల హాస్టల్ కు సహకారం తీసుకుని వసతి గృహంలో గ్రంథాలయం, ఆటవస్తువులు, పిల్లలకు దోమలబెడద లేకుండా కిటికీలకు మెష్షులు , గేట్ రిపేర్ చేయించారని అలాగే గ్రామంలోని నాయకులతో మాట్లాడి విద్యార్థినీలకు నీటి వసతి ఏర్పాటు చేశారని వసతి గృహ అధికారిణి శైలజ కృషి అభినందనీయమని ఆయన తెలిపారు.

# ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

- లంబోదరుడికి వీడుకోలు పలికిన మండల ప్రజలు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు
- గ్రామాలలో హెల్త్ క్యాంప్ లు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా బొజ్జ గణపయ్యకు ప్రజలు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ముగిశాయి. బండి ఆత్మకూరు తో సహా మండలంలోని అన్ని గ్రామాలలో గణేశ్ శోభాయాత్ర విజయవంతంగా కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం నుండే గ్రామాలలో ప్రతిష్టించిన వినాయకుడికి వినాయకుడు లడ్డూ వేలం పాటలను నిర్వహించి ప్రత్యేక పూజలు అనంతరం నిమజ్జన యాత్రను మొదలుపెట్టారు. సోమవారం అర్ధరాత్రి వరకు నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా గ్రామాల చివరన ఉన్న నదులలో వినాయకుని నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. డప్పుల మోతాలతో, యువకుల



నృత్యాలతో గంధం చెల్లుకుంటూ వినాయక చవితిని ప్రజలు ఘనంగా ముగించారు. వినాయక చవితి సందర్భంగా పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా గ్రామాలలో ఎలాంటి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తును



ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందజేశారు. గ్రామాలలో రెవెన్యూ అధికారులు నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించడం విశేషం. వెంగల్ రెడ్డి పేట గ్రామంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి స్థానిక టిడిపి నాయకులు వెంగళరెడ్డిపేట శ్రీనివాసులు బహుమతులు అందజేశారు.

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం


నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేష్ విగ్రహాన్ని మూడురోజుల నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో వీధులగుండా శోభయాత్ర నిర్వహించి గణపతి బప్ప మోరియా అంటూ డప్పు వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా నిమజ్జనానికి స్వామి వారిని తరలించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లను పూర్తి చేశారు.

## పెద్దకడుబూరులో వైభవంగా వినాయక నిమజ్జనం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా పెద్దకడుబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వాడవాడలోను కొలువు దీరిన వందల వినాయక విగ్రహాలను సోమవారం ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వివిధ మండపాల వద్ద భక్తులు తయారు చేసిన వినాయకుని లడ్డూలను అయా మండపాలవద్ద వేలాలు వేయగా లడ్డూలను దక్కించుకునెందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయా వినాయక మిత్రమండలి సభ్యులు లడ్డూలను వేళాలు వేయగా ఓకొక్క 5కేజీ ల నుంచి 15 కేజీ ల లడ్డూ ధర రూ1500నుండి రూ21వేలు వరకు భక్తులు వేలం పాటపాడి లడ్డూలను దక్కించుకోగలిగారు. అనంతరం అయా గ్రామాల లో కొలువుదీరిన వినాయకులను సాయంత్రం 4గంటల ప్రాంతంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథులను ట్రాక్టర్లపై ఉంచారు. యువత గణపతి బొమ్మలు తలపై ఉంచుకొని గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ చిందులు తోక్కారు. అలాగే వినాయక విగ్రహాలను మంగళవాయుద్యాలతోను మేళతాళలతోను దప్పులు డ్రమ్స్ లతోను గ్రామంలో ప్రధాన పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ అయా గ్రామాలకు సమీపంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువలోను. చెరువులు. వంకల్లోను వినాయక విగ్రహలనులను ఘనంగా నిమజ్జనము చేశారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ నిమజ్జనం ఈకార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచులు టిడిపి. వైసిపి నాయకులు. కార్యకర్తలు యువకులు భక్తులు. యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేశ్ నిమజ్జన వేడుకలు


కొత్తపల్లిలో గణేశ్ విగ్రహాల ఊరేగింపు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** వినాయక పండుగ పురస్కరించుకొని గ్రామాల్లో కొలువుదీరిన గణనాథుల విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మూడు రోజుల పాటు గణేశ్ మండపాల్లో ఉన్న గణేశ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం సమయం వేళ భాజభజంత్రీల నడుమ గణేశ్ విగ్రహాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివార్లకు కాయకర్పూరం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గణేశ్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన వేడుకల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై కేశవ్ ఆధ్వర్యంలో సిబ్బందితో పర్యవేక్షించారు. దీంతో నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు.


నిమజ్జనానికి తీసుకెళ్తున్న విగ్రహాలు

## ఘనంగా గణనాథుని నిమజ్జనోత్సవాలు


లడ్డు వేలం దక్కించుకున్న రైతులు


మహానంది మండలంలో గణేశ్ నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గత మూడురోజులుగా ఆయా గ్రామాల్లోని వీధుల్లో వినాయకున్ని కొలువుదీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వేడుకలు నిర్వహించుకుంటూ గణనాథుని నిమజ్జన ఉత్సవాలను నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో భజాభజంత్రీలతో సంబరాలు చేసుకుంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను నిర్వహించారు. మండలంలోని బుక్కాపురం, అబ్బీపురం, తమ్మడపల్లె, బొల్లవరం, మజీదుపురం, గాజులపల్లె, నందిపల్లె, గోపవరం గ్రామాల్లో ఈ ఉత్సవాలను నిర్వహించారు. మహానంది ఎస్సై రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

**పోటా పోటీగా లడ్డు వేలం :** మండలంలోని ఆయా గ్రామాల్లో వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా లడ్డు వేలాలను నిర్వహించారు. విఘ్నాలు తొలగిపోవాలంటూ గణనాథుని ప్రసాదంగా బావించి లడ్డు వేలాలను రైతులు, ప్రజలు పోటా పోటీగా పాడి లడ్డు ప్రసాదాలను దక్కించుకున్నారు. గాజులపల్లె గ్రామంలో అత్యధికంగా రూ. 53 వేలకు గాలి సుదర్శన్‌రెడ్డి, సుజాత దంపతులు దక్కించుకున్నారు. అబ్బీపురం గ్రామంలో రూ. 29 వేలకు అత్యధికంగా లడ్డు వేలాలు పాడారు. మహానంది సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాల్వ, కెసి కెనాల్, తమ్మడపల్లె చెరువు, బొల్లవరం చెరువుల్లో నిమజ్జనాలను నిర్వహించారు.

## లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీలు



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** పనిచేసే ప్రదేశంలో మహిళలు లైంగిక వేధింపుల గురి కాకుండా ప్రభుత్వ,ప్రవేటు కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ ఆత్మకూరు సిడిపిఓ జిల్లా నోడల్ అధికారిణి లీలావతిదేవి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బండిఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా, మండల కేంద్రంలోని ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాలలో మహిళలపై వేధింపుల నిరోధానికి నలుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీలో ఇద్దరు మహిళలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహిళా ఉద్యోగులు పై లైంగిక వేధింపులు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. లైంగిక వేధింపులై నేరం రుజువైతే జరిమానా అంజలి శిక్షతోపాటు ఉద్యోగం నుండి తొలగిస్తారని అన్నారు. అలాగే ప్రతి కార్యాలయాలలో లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీని ఏర్పాటు చేసి కార్యాలయాలలో ప్రదర్శించాలని వారు సూచించారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలలో కమిటీలు ఏర్పాటు చేసి మహిళలు ప్రశాంత వాతావరణంలో ఉద్యోగం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇప్పుడు వరకు మండలంలో 39 ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, ఇన్చార్జి ఎమ్మార్వో శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** భక్తులతో పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడిలోకి సోమవారం చేరుకున్నాడు. మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన గణనాథులు మూడవరోజు గణనాథుని విగ్రహాలు నిమజ్జనానికి తరలాయి. మండలపరిధిలోని లొద్దిపల్లె కన్నమడకల పూడిచెర్ల నన్నూరు



ఉయ్యాలవాడ ఉప్పలపాడు శకునాల తిప్పాయపల్లె తదితర గ్రామాల్లో నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాల్లో వినాయకుడిని గ్రామాల సమీపంలో ఉన్న వాగులు వంకల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై



సునీల్ కుమార్ వారి సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆయా గ్రామాలలో బక్తులు నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చెక్కభజనలు కోలాటాలు డీజే సాంగ్స్,సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా గణనాథుని గంగమ్మ ఒడిలోకి సాగనంపారు .

## ఉండ్రాలయ్య బొజ్జ గణపయ్య... ఉంటామయ్యా

- ఆలూరులో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు
- మొలగవల్లిలో ఉట్టికొట్టి లడ్డు వేలం పాడిన యువకులు


ఊరేగింపు లో వినాయక విగ్రహాలు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఉండ్రాలయ్య ఉంటామయ్యా బొజ్జ గణపయ్య అంటూ యువకులు వినాయక నిమజ్జనం వేడుకల్లో కోలాహలంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆలూరు మండలంలో పలుగ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.మొలగవల్లి బిసి కాలనీలో యువకులు ఉట్టి కొట్టి లడ్డు,టెంకాయ వేలం నిర్వహించారు. భాస్కర్, నరసప్ప లు వేలంలో లడ్డు, టెంకాయలను దక్కించుకున్నారు.అలాగే గ్రామానికి చెందిన టీడీపీ ఎంపిటిసి బంగారు సునంద పటేల్ యాదవ్ వంద టీ షర్ట్ లను యువకులకు అందించారు. మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ,శ్రీకృష్ణ దేవాలయం, బిసి కాలనీ వాల్మీకి,బస్టాండ్ కాలనీలో నిర్వహించే వినాయక విగ్రహాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. డిజిలతో,డ్రమ్స్ తో యువకులు చిందులు వేస్తూ జై వినాయక,జైజై గణేశా అంటూ డ్యాన్స్ లు వేస్తూ వినాయకుని గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఎస్సై నరసింహులు ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. నిమజ్జనం వేడుకల్లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


ఊరేగింపు లో వినాయక విగ్రహాలు


వినాయక లడ్డును దక్కించికున్న భాస్కర్ తో యువకులు


బిసి కాలనీలో ఉట్టి కొడుతున్న యువకులు


మందిరం మండపంలో కొలువైన వినాయకుడు

# అట్టహాసంగా... విఘ్నేశ్వరులకు వీడ్కోలు

- నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
- తెలుగుగంగ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సర్వ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు మూడు రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ రూపాలలో ఉన్న వినాయకుడి విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టించారు. మూడు రోజుల పాటు గణనాథుడికి


నిమజ్జనానికి బయలు దేరిని గణనాథులు

వివిధ రకాల ఫల, పత్ర, పుష్పాలతో ప్రత్యేక పూజలు చేసి సకల విఘ్నాలను తొలగించాలంటూ నైవేద్యం సమర్పించి భక్తులు వినాయకుడిని పూజించారు. మూడు రోజుల పాటు విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడి నిమజ్జన వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా అశేష భక్త జనం మధ్యం అత్యంత భక్తిశ్రద్దలతో కొనసాగింది. డ్రమ్స్, వాయిద్యాలు, డిజె సౌండ్లతో నిమజ్జనం కన్నుల పండుగగా సాగింది. నిమజ్జన కార్యక్రమాన్ని అమ్మవారి శాల వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిమజ్జన వేడుకలను


నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రారంభించారు.పట్టణంలోని వివిధ కాలనీల , మండలంలోని వివిధ గ్రామాల్లోని వినాయక విగ్రహాలను డ్రమ్స్ మధ్య భక్తులు కోలాహాలం చేస్తు నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. వచ్చిన భక్తాదులకు అల్పాహారం అందించగా గణనాథులను తిలకించేందుకు వచ్చిన భక్తులు వినాయక సకల విఘ్నాలను తొలగించాలంటూ వేడుకున్నారు. వినాయకుల నిమజ్జన వేడుకలు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ పోలీసు బందోబస్తు మద్య కొనసాగింది. ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా డిఎస్పి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో సిఐ ఓబులేసు, ఎస్ఐ నారాయణ రెడ్డిలు సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎర్రగూడూ రు గ్రామం తెలుగు గంగ కాల్వ వద్ద వినాయకుల నిమజ్జన ఏర్పాట్లను


తెలుగుగంగ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ డిఎస్పి రామాంజినాయక్‌తో కలిసి పరిశీలించి ఎలాంటి సంఘనటలు జరగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు.

## వినాయకునికి తప్పని రాజకీయ సెగ

### ఊరి బయటే విగ్రహాల ప్రతిష్ఠ

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా వినాయక చవితి పండుగను ఏ విధంగా జరుపుకుంటారో అందరికీ తెలిసిందే.అయితే దేవనకొండ మండలంలోని వెలమకూరు గ్రామంలో మాత్రం వినాయక విగ్రహం ఏర్పాటుకు నోచుకోలేదు.రాజకీయంగా వ్యక్తిగత కారణాలను పక్కన పెట్టి వినాయకుడి విగ్రహాలు గ్రామంలో ఏర్పాటు చేసుకుని పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసు అధికారులు ఇరు వర్గాలను పిలిపించి చర్చించారు.అయినా కూడ వారు రాజీకి రాలేదు దీంతో ఇలాగే గ్రామంలో వినాయక పండుగను జరుపుకంటే ఇరువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని భావించిన పోలీసు అధికారులు గ్రామంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని సూచించారు.చేసేదేమీ లేక ఊరి బయట ప్రాంతంలో గ్రామానికి కిలో మీటరు దూరమున్న ఆర్టీసి బస్టాండ్ నందు మరియు మర్రి చెట్టు కింద వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు.అయితే వ్యక్తుల మధ్య రగులుతున్న వ్యక్తిగత రాజకీయాలు దేవుళ్లపైన కూడ చూపిస్తున్నారని గ్రామ ప్రజలు మండి పడ్డారు.


బస్టాండులో ఏర్పాటు చేసిన వినాయకుడు

## జై జై వినాయకా..

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** వినాయక నిమజ్జనం సందర్భంగా సోమవారం దేవనకొండతో పాటు మండలంలోని కుంకనూరు, పి.కోటకొండ, తెర్నేకల్, నల్లచెలిమల, కరివేముల, గుండ్లకొండ తదితర గ్రామాలలో నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.దేవనకొండ నందు ప్రధాన వినాయక విగ్రహం నిర్వహకులు కేరళ నుండి ప్రత్యేక వాయిద్య కళాకారులను పిలిపించారు.వారు కేరళ తరహాలో నృత్యాలు వాయిద్యాలతో ప్రజలను ఆలరించారు.స్వామి వార్లను గ్రామ పుర వీధులలో భారీగా ఊరేగిస్తూ జైజై వినాయకా అంటూ నినాదాలు నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. నిమజ్జన కార్యక్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటణలు చోటుచేసుకోకుండా స్థానిక సిఐ విజయభాస్కర్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


నిమజ్జనానికి తరలివెలుతున్న గణనాధుడు

## రూ.96 వేలు పలికిన గణేష్ లడ్డూ

**అవుకు, మేజర్‌న్యూస్:** అవుకుమండలం చెర్లోపల్లె గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమంలో 96,000 రూపాయలకు కైర మద్దిలేటి రెడ్డి, కూడలి శ్రీనివాస రెడ్డి మరియు ఈడిగ వినయ్ కుమార్ గౌడ్ పొందడం జరిగిందని గణేష్ ఉత్సవ కమిటీ వారు తెల్పడం జరిగింది. అనంతరం వైభవంగా శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం గావించారు.

## శ్రీశైలంలో వైభవంగా మల్లన్న వెండి రథోత్సవం



**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి,అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. అనం తరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులను చేసి, అర్చకులు వేద మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా గణనాయకుని శోభయాత్ర

**అవుకుమేజర్,న్యూస్:** మండల వ్యాప్తంగా గణేష్ నిమజ్జన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామాలలో అందంగా అలంకరించిన మండపాలలో గణేష విగ్రహాలనుఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు ఆయా గ్రామాలలో మండపాలలోని గణేష్ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో ప్రజలు, భక్తులు పూజలు చేశారు. మూడవరోజు సోమవారం గణేష్ విగ్రమాలను అందంగా అలంకరించిన ట్రాక్టర్ల పల్లకిపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. యువకులు, మహిళలు, పిల్లలు రంగులు చల్లుకుంటూ కోలాహలంతో ఆనంద ఉత్సవాలతో భక్తిశ్రద్దలతో గణేష్ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు చేస్తూ జై గణేష్ బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ స్వామివారికి వీడ్కోలు పలికారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువుదీరిన గణనాథుడు ఉదయం 10 గంటలకే నిమజ్జనానికి బయలుదేరారు. ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు మేడం ఆంజనేయులు, ఆర్యవైశ్య యువజన సంఘం అద్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, సభ్యులు యువజన సంఘం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామోత్సవం అనంతరం అవుకు రిజర్వాయర్‌లో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా గ్రామాలలో ఎటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



### ఆళ్లగడ్డ మండలంలో

## గణేష్ ఉత్సవాల్లో అపశృతులు

**గణేష్ మండపం వద్ద డాన్స్ చేస్తూ గుండెపోటుతో యువకుడు మృతి**

**అహోబిలంలో తెలుగు గంగ కాలువలో బాలుడు గల్లంతు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. స్థానిక ఆశ్రమంవీథి లోని గంగమ్మ దేవాలయం వద్ద ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో అశోక్ (32) అనే యువకుడు డాన్స్ చేస్తూ హఠాత్తుగా కుప్పకూలిపోయాడు. ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా హార్ట్ ఎటాక్ తో అశోక్ చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు. దీనితో ఆశ్రమం వీధిలో విషాద ఛాయలు అలముకున్నాయి.

**అహోబిలం తెలుగుగంగ కాలవలో బాలుడు గల్లంతు :**

ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో సోమవారం జరిగిన వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన లాలు భాష అనే బాలుడు (12) తెలుగు గంగ ప్రాజెక్టు నీటిలో పడి కొట్టుకొని పోయాడు. గ్రామానికి చెందిన నలుగురు పిల్లలు వినాయకుని నిమజ్జనం వెంటవెళ్లగా నిమజ్జనం జరుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు బాలుడు నీటిలో కొట్టుకొని పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అహోబిలం లోని టోల్ గేటు సిబ్బంది నీటిలో కొట్టుకొనిపోతున్న ముగ్గురు పిల్లలను రక్షించగా.. లాలు భాష అనే బాలుడు మాత్రం నీటి ప్రవాహంలో కొట్టుకొని పోయాడు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరి ప్రసాద్, సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాలుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.


గల్లంతు అయిన లాలూ భాష (ఫైల్ ఫోటో)

# అట్టహాసంగా వినాయక నిమజ్జనం

**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పీరు సాహెబ్ పేట , మిడుతూరుతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం వినాయకుని నిమజ్జనం వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. గత మూడు రోజుల నుంచి వినా యకునికి వివిధ రకరకాలైన పిండివంటకాలతో నైవేద్యములు భక్తులు సమర్పించారు. మిడుతూరు హనుమాన్ యూత్ అయినా జక్కుల జనార్దన్,ధర్మ రెడ్డి ,బింగి పవన్ కుమార్ యాదవ్, సుమంత్ యాదవ్, వెల్దుర్తి జయరాం యాదవ్, జె.రవి కుమార్ యాదవ్ ల కిరణ్ యాదవ్ రంగన్న గారి వెంకటరమణ, మహేష్ ఆధ్వర్యంలో లంబోదరుడు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయకుని నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో ప్రధాన రహదారుల వెంట మరియు పురవీధుల గుండా గణపతి బొప్పా మోరియా అంటూ యువకులు నినాదాల మధ్య వినాయకుడి నిమజ్జనం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముందుగా మిడుతూరు వినాయకుని కట్ట వద్ద మజ్జరి రాఘవేంద్ర 12,500 వేలంపాట లలో లడ్డు దక్కించుకున్నారు. కాతా వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును మండల టిడిపి కన్వీనర్ కా తా రమేష్ రెడ్డి తమ్ముడు కాతా విష్ణువర్ధన్ రెడ్డి పదివేల రూపాయలకు దక్కించుకున్నారు. పీరు సాహెబ్ పేట గ్రామంలో జరిగిన వినాయకుని లడ్డూ వేలం పాటలో దండగుల రామ కృష్ణ కుమారుడు దండంగుల శ్రీరాములు. లడ్డును రూ.16,300 అన్నమయ్య లడ్డును, మిడుతూరులోరామాలయం వీధిలో కురువ గోవిందు 15000, బీసీ కాలనీలో మూల రామనాయుడు 19600 దక్కించుకున్నారు. అలాగే పీరు సాహెబ్ పేట లోపల్లపు ఉషనయ్య కుమారుడు పల్లపు శివ వినాయకుని కలశం..5,200 రూపాయలకు దక్కించుకోవడం జరిగినది.. ఈ వేళ పాటలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.. అన్నమయ్య లడ్డును..వినాయక కలశ మును.. మండల టిడిపి కనగర్ కాతా రమేష్ రెడ్డి చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటికి లడ్డును మేల తాళాలతో ఇంటికి తీసుకెళ్లాడు. పీరు సాహెబ్ పేటలో టిడిపి నాయకులు ఈ.రామేశ్వర్ రెడ్డి.,దేవమాడ జయరాముడు,దేరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, యం మహేశ్వర్ రెడ్డి,మహానంది మాహేశ్వర్ రెడ్డి,కాత్రే డ్డి జగదీశ్వర్ రెడ్డి, ఈ.మురళీధర్ రెడ్డి,ఎర్రముల్ల పుల్లారెడ్డి,జి నాగేశ్వర్రెడ్డి, ఆర్ భద్రారెడ్డి, వినాయక చవితి కమిటీ మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


నిమజ్జనానికి వెలుతున్న విగ్రహాలు




# ఆచార్య దేవోభవ..!

ప్రపంచ వ్యాప్తంగా అక్టోబరు 5న టీచర్స్‌డేగా జరుపుకుంటున్నప్పటికీ భారతదేశంలో మాత్రం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినమైన సెప్టెంబరు 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ గారి జీవిత విశేషాలతో పాటు జ్ఞాన జ్యోతులను జ్వలింప జేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రతను గూర్చి తెలుసుకుందాం ...

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు:
గురుర్దేవో మహేశ్వర:
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మైశ్రీ గురవేన్నమ:

దైవ సమానుడు, మన కళ్ల ఎదుట సాక్షాత్కరించు పరబ్రహ్మ గురువు. అందుకే తల్లి దండ్రుల తర్వాత స్థానం గురువుకు దక్కింది. తల్లిదండ్రులు బిడ్డకు జన్మనిస్తే, గురువు ఆ జన్మను సార్థకం చేస్తాడు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనది. తన బోధన ద్వారా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది దేశ భవిష్యత్తుకు తోడ్పడడంలో ఉపాధ్యాయుడు నిర్వహించే పాత్ర వెలకట్టలేనిది.

పురాణ కాలం నుంచి గురువును దైవంగా భావించి పూజించే సంస్కృతి మనది. పిల్లలు జన్మనిచ్చిన తల్లి దండ్రుల వద్ద కన్నా పాఠశాలలో ఉపాధ్యాయుని వద్దే ఎక్కువ సమయం ఉంటారు. కాబట్టి విద్యార్థులపై ఉపాధ్యాయుని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుడు కీలకపాత్ర పోషిస్తాడు.

**భావి భారత నిర్మాత ...**

దేశభవిష్యత్తును తీర్చిదిద్దడమే కాక విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కూడా గురువులు గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. డాక్టర్, ఇంజనీర్, సైంటిస్ట్, లాయర్ ఇలా ఎవరు ఏ వృత్తి చేపట్టినా దాని వెనుక ప్రాథమిక స్థాయిలో గురువుగారి ప్రభావం ఎంతో కొంత ఉంటుంది.

బాలల మనసులు ఎంతో స్వచ్ఛంగా ఉంటాయి. ఉపాధ్యాయుడు వారికి దేశభక్తి పూరితమైన కథలతో వారిలో జాతీయ సమైక్యత, మతసామరస్యం మొదలైన అంశాలను నేర్పిస్తే వారు ఉత్తమ పౌరులుగా రూపొందుతారు. భవిష్యత్తులో జాతి నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే చిన్న వయసులో విద్యార్థులు లేతమొక్కల వంటివారు. పాఠశాల వాతావరణం ఎలా ఉంటే వారు అలా పెరుగుతారు. వారిని ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరిగేలా ఉపాధ్యాయుడు కృషి చేస్తే భవిష్యత్తులో జాతికి వారు మంచి ఫలాలను అందిస్తారు. దీనికి భిన్నంగా జరిగితే వ్యతిరేక ఫలితాలు వస్తాయి. మదర్సాలలో విద్వేషాలను నూరిపోసి పెంచిన ఫలితంగా తాలిబన్ల వంటి విషవృక్షాలే ఉత్పన్నమవుతాయి. వీరు తమతో పాటు ప్రపంచ శాంతికి వినాశనంగా తయారవుతారు.

**గురు శిష్య సంబంధం**

డా॥రాధాకృష్ణన్ విద్యార్థి దశ నుంచే చదువు పట్ల శ్రద్ధ వహించి ఉపాధ్యాయుల మన్ననలను పొందాడు. డా॥ రాధాకృష్ణన్ నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినప్పటికీ కష్టించి చదివేవాడు. పరీక్ష తేదీకి ఆఖరు రోజు, ప్రియ విద్యార్థి ఫీజు కట్టకపోవటాన్ని గ్రహించిన ఉపాధ్యాయుడు తానే స్వయంగా పత్రాలు పూర్తి చేసి, రాధా కృష్ణన్‌కు ఫీజు కట్టారు. ఈ సందర్భం ఆనాటి గురు శిష్యుల మధ్య ప్రేమ, అభిమానాలను తెలియ జేస్తుంది.

**నేటి సమాజంలో గురు శిష్య సంబంధం**

నాటి సమాజంలో గురువుకు ఒక ప్రత్యేక స్థానం ఇచ్చి సేవలు చేసి గురువుగారి అభిమానాన్ని పొందేవారు. కానీ నేటి సమాజంలో గురువుకు అంతటి ఆదరణ లభించుట లేదు. నేడు విద్య వ్యాపారమైంది. ఈనాడు సినిమాలలో సైతం ఉపాధ్యాయ పాత్రలను వ్యంగ్యంగా, హాస్యపూరితంగా, అసభ్యంగా చిత్రిస్తున్నారు. నేడు కొంతమంది ఉపాధ్యాయులు కళాశాలలలో విద్యార్థినులను లైంగికంగా వేధించడం, ఇతరత్రా హింసించడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గురుశిష్య పవిత్రబంధాన్ని అపవిత్రం చేసే ఇలాంటి వ్యక్తుల వల్ల



మొత్తం ఉపాధ్యాయులకే చెడ్డపేరు వస్తుంది. కాబట్టి ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించి ఉపాధ్యాయవృత్తి పవిత్రతను కాపాడాలి.

**మార్గదర్శకులు...**

తమసోమాజ్యోతిర్గమ అన్న సూక్తిని అనాదిగా పాటిస్తూ చీకటి నుంచి వెలుగులోకి దారి చూపిస్తూ మార్గదర్శకులైనవారు ఈ గడ్డ పై ఎందరో జన్మించారు. అటువంటి మార్గదర్శకులలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒకరు. మైసూరు విశ్వ విద్యాలయంలో పనిచేసి కలకత్తా విశ్వ విద్యాలయంలో చేరటానికి వెళ్తునపుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి విద్యార్థులు ఇచ్చిన వీడ్కోలు చరిత్రలో మైలురాయి.

**ఉపాధ్యాయులే మూలస్తంభాలు**

విద్యాలయాల సంఖ్య కన్నా విద్యా ప్రమాణాలు ముఖ్యమని రాధాకృష్ణన్ నమ్మేవారు. దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించినపుడే ప్రగతి సాధ్యమవుతుందని బాలలందరూ అక్షరాస్యులైనప్పుడే మంచి పౌరులుగా తయారవుతారని భావించారు. విద్యావ్యవస్థకు ఉపాధ్యాయులే మూలస్థంబాలు. వారు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలనేది ఈయన భావన.

**మూడు సూత్రాలు....**

రాధాకృష్ణన్ విద్యార్థులకి ఉపయోగపడే మూడు సూత్రాలను వివరించారు. ప్రతి విద్యార్థి మార్పును ఆహ్వానించాలి. ఆత్మవిమర్శను చేసుకొంటూ అభివృద్ధి వైపుకు అడుగులు వేయాలి. స్వేచ్ఛగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకో గలగాలి.

విద్యార్థుల అభివృద్ధి పాఠశాలలో విద్యను భోదించే ఉపాధ్యాయులు పైన ఉంటుందని అందుకుగాను ఉపాధ్యాయులను నియమించే విషయంలో ప్రతిభ, బోధన పటిమలకు ప్రాధన్యత ఇవ్వాలే గాని ఎటువంటి ప్రలోభాలకు, సిఫార్సులకు లొంగ కూడదని రాధాకృష్ణన్ తెలిపారు.

**విజ్ఞాన జ్యోతి గురువు..**

గురువు జ్యోతి వంటివాడు. ఒక జ్యోతితో ఎన్నో జ్యోతులను వెలిగించవచ్చు. ఆలా వెలిగించిన జ్యోతులే ఈనాడు ప్రపంచాన్ని కాపాడుతున్నాయి. దేశానికి రాజైనా ఒక గురువుకు శిష్యుడే. దీనికి చక్కని ఉదాహరణ మన మాజీ రాష్ట్రపతి డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం. అబ్దుల్ కలాం రాష్ట్రపతి పదవి అలంకరించిన తర్వాత మొట్ట మొదట వెళ్ళి నమస్కరించినది రామేశ్వరంలోని తన గురువుకే. ప్రతి గొప్ప వాని విజయం వెనుక తల్లి, తండ్రి, ఉపాధ్యాయుడు ముగ్గురి పాత్ర ఉంటుంది. ఉపాధ్యాయుని ప్రేరణతో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహానుభావుల ఎందరో ఉన్నారు.

పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు ఆదర్శ ప్రాయలుగా ఉండాలి. సర్వేపల్లి రాధాకృ ష్ణన్ వారసులుగా దేశం గర్వించే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దేలా మనమందరం కృషిచేయాలి.



రాధాకృష్ణన్ ప్రపంచ ప్రజల మన్ననలందుకున్న మహామేధావి, తత్త్వవేత్త, విద్యావేత్త, వేదాంతి,మానవతావాది. ఉపనిషత్తులతోపాటు భారతీయ తత్త్వశాస్త్రాన్ని, గ్రీకు తత్త్వశాస్త్రాన్ని అవగాహన చేసుకుని ప్రాచ్య, పాశ్చాత్య తత్త్వశాస్త్రాలను సమన్వయం చేసిన ఘనత డా॥రాధాకృష్ణన్‌దే. ఆయన తెలుగువాడవడం మనందరికీ గర్వకారణం. ఆయన జీవిత విశేషాలు...

**రాధాకృష్ణన్ జీవిత విశేషాలు...**

- ❒ భారత ప్రథమ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు నగరానికి 40 మైళ్ల దూరంలో గల తిరుత్తణిలో 1888 సెప్టెంబర్ 5వ తేదీన జన్మించారు.
- ❒ ఈయన తండ్రి వీరాస్వామి, తల్లి సీతమ్మ.
- ❒ రాధాకృష్ణన్ బాల్యం, విద్యాభ్యాసం చాలా వరకు తిరుత్తణి, తిరుపతిలలో గడిచింది.
- ❒ మద్రాసు విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పొందారు

**బిరుదులు, పురస్కారాలు**

- ❒1931లో బ్రిటీష్ ప్రభుత్వం రాధాకృష్ణన్‌కు ప్రతిష్టాత్మక 'సర్' బిరుదును ప్రదానం చేసింది.
- ❒1954లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా మనదేశంలో అత్యున్నత బిరుదు అయిన భారతరత్నను 1969లో కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేసింది.
- ❒1961లో జర్మనీ పుస్తక సదస్సు శాంతి బహుమానం (పీస్ ప్రైజ్ ఆఫ్ ది జర్మన్ బుక్ ట్రేడ్) వరించింది.
- ❒ 1963 జూన్ 12న బకింహామ్ ప్యాలెస్‌లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కు గౌరవ సభ్యునిగా ఎన్నికయ్యారు.
- ❒ ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి తదితర వాటి నుండి వందకు పైగా గౌరవపురస్కారాలు, డాక్టరేట్‌లను సంపాదించారు.
- ❒ ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంస్మరణార్థం రాధాకృష్ణన్ చెవెనింగ్ స్కాలర్‌షిప్‌ను ప్రకటించింది.
- ❒ 1931లో ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారు.ఆంధ్రవిశ్వ విద్యాలయము విశ్వవిఖ్యాత విద్యాలయంగా తీర్చదిద్దబడినది.
- ❒ ఆక్స్‌పర్డ్ చైయిర్ ఫర్ ఈస్టర్న్‌రెలిజియన్స్ అండ్ ఎథిక్స్ నుండి రాధాకృష్ణన్‌కు అవకాశం రావటంతో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వి.సి. పదవికి రాజీనామా చేశారు.
- ❒ 1939సం॥లో మదన్ మోహన్ మాలవ్య గారి స్థానంలో ప్రఖ్యాతి గాంచిన బనారస్ యూనివర్శిటీ వి.సి. గా నియ మితులయ్యారు.
- ❒ రాజ్యాంగ మండలిలో సభ్యుడిగా, 1946లో ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నిక కావడం జరిగింది.
- ❒ 1948లో యూనివర్శిటీ ఎడ్యుకేషన్ కమీషన్‌కి ఛైర్మన్‌గా నియమితులయ్యారు.
- ❒ 1949–52 కాలంలో యు.ఎస్.యస్.ఆర్‌లో ఇండియా ఆంబాసిడర్ మంచి పేరు తెచ్చుకొన్నారు.
- ❒ నెహ్రూ కోరికపై 1952లో రాధాకృష్ణన్ భారతదేశ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఛైర్మన్‌గా రాజ్యసభకే గౌరవాన్ని, ప్రతిష్ఠని తెచ్చిపెట్టారు.
- ❒ 1962 మే నెలలో భారతదేశ రాష్ట్రపతిగా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.
- ❒ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డా॥ రాధాకృష్ణన్ *17 ఏప్రిల్ 1975లో స్వర్గస్తులైనారు.*

**గురుశిష్య సంబంధం**

మిగతా అన్ని బంధాల కన్నా ఎంతో పవిత్రమైనది గురుశిష్య సంబంధం. తన శిష్యుడు తనకన్నా పెద్దవాడై ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కృషిచేసే వ్యక్తి గురువు.

**అరుణి వృత్తాంతం**

గురుశిష్య సంబంధానికి, గురువు పట్ల శిష్యులకు గల భక్తికి మహాభారతంలోని ఉపాఖ్యానమైన ఆరుణి వృత్తాం తం ఒక నిదర్శనంగా చెప్పవచ్చు. పొలానికి కాపలాగా ఉండి నీరు పోకుండా చూడమన్న గురువుగారి అజ్ఞను పాటించడానికి గండిపడ్డ పొలం గట్టుకు తనే అడ్డంగా పడుకుని ప్రాణాలను సైతం లెక్కచేయక గురుభక్తిని ప్రదర్శించిన "ఆరుణి" వృత్తాంతం ఆదర్శప్రాయమైనది.

**రామకృష్ణ పరమహంస – వివేకానంద**

ప్రసిద్ధిగాంచిన భారతీయ ఆధ్యాత్మిక వేత్తలలో ఒకరు రామకృష్ణ పరమహంస. ఆయన భావాలను విశ్వవ్యాప్తం చేయడానికి ఆయన శిష్యుడు స్వామి వివేకానంద రామకృష్ణ మఠాలను స్థాపించాడు. గురువును మించిన శిష్యునిగా ఖ్యాతి పొందాడు.

**సోక్రటీస్ – అరిస్టాటిల్**

ప్రసిద్ధ గ్రీకు తత్త్వవేత్త సోక్రటీస్ భావాలు ప్రపంచవ్యాప్తంగా మనందరికీ తెలియడానికి ఆయన శిష్యుడు అరిస్టాటిల్ చేసిన కృషి ప్రధానకారణం. నేడు ప్రపంచంలోని అనేక దేశాలలో చాలా శాస్త్రాలకు పితామహుడుగా భావించబడే అరిస్టాటిల్ భావాలకు ప్రేరణ సోక్రటీస్. ఈ విధంగా గురువును అనుక్షణం సేవిస్తూ ఆయన నుంచి జ్ఞానాన్ని గ్రహించే శిష్యులుంటే విద్య విశ్వవ్యాప్తమవుతుంది.

**డా॥ రాధాకృష్ణన్ ఉదంతం**

భారత తొలి ఉప రాష్ట్రపతి డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ దాదాపు మూడు దశాబ్దాలు ఉపాధ్యాయ వృత్తిని అలంకరించారు. ఆయన మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి కలకత్తా విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్‌గా వెళుతున్న సమయంలో కళాశాల నుంచి రైల్వే స్టేషన్‌కు ఆయనను తీసుకు వెళ్లడానికి గుఱ్ఱపు బండిని తీసుకువచ్చారు. ఆయన శిష్యులు బండికి గల గుఱ్ఱాలను తొలగించి రాధాకృష్ణన్‌ను బండిలో కూర్చోబెట్టుకుని తామే లాగుతూ స్టేషన్ వరకు ఆయన్ను తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు. రాధాకృష్ణన్ తన శిష్యులతో ఏర్పరచుకున్న అనుబంధానికి వారి పట్ల చూపిన ప్రేమకు దీనిని నిదర్శనంగా భావించవచ్చు. జ్ఞానాన్ని ప్రసాదించిన గురువుకు ఆ విధంగా కృతజ్ఞతలు తెలువుకున్నారు ఆనాటి విద్యార్థులు. అధ్యాపకులను అవహేళన చేస్తున్న నేటి విద్యార్థులకు ఇది కనువిప్పుకావాలి.

**ఉపాధ్యాయుడు, దేవుడు ఇద్దరూ నా ముందు నిల్చుంటే ఎవరికి నేను విధేయుడనై ఉండాలనే ప్రశ్న వస్తే మొదట నేను ఉపాధ్యాయునికే విధేయుడనై ఉంటాను. ఎందుకంటే దేవుని గూర్చి చెప్పిన మార్గదర్శకుడు ఆయనే కనుక**

– కబీర్



# యత్ర నార్యస్తు పూజ్యంతే..

మొన్న కలకత్తాలో లేడీ డాక్టర్ పై జరిగిన దారుణం, నిన్నటి కాలేజి ఘటనలో మహిళలను దారుణంగా వీడియోలు తీసి రూపాయిల లెక్కన అమ్మారన్న వార్త ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. ఇది మనిషి తను కూర్చున్న కొమ్మని తానే నరుక్కోవడం లాంటిది. సృష్టికి ప్రతిసృష్టి చేసే స్త్రీ ప్రాణమే ప్రమాదంలో పడింది. స్త్రీని దేవతగా చూసే మన సంస్కృతిని గుర్తుచేసుకొని ఆచరించాల్సిన సమయం ఆసన్నమైంది.

సృష్టి అనే ముఖానికి స్త్రీ పురుషులు రెండు కళ్ళు లాంటి వారు. అసలు సృష్టి పులకించేదే స్త్రీ పురుషుల ఏకత్వం గురించి. స్త్రీ గొప్పదా? పురుషుడు గొప్పవాడా? అంటే, ఆకాశం గొప్పదా? నేల గొప్పదా? అని అడిగి నట్లు ఉంటుంది. మానవజాతి మనుగడ ప్రారంభమైన ప్పటినుండి స్త్రీ పురుషుల సంబంధం అద్వితీయంగా, పవిత్రంగా కొనసాగుతూ వస్తున్నది. అది ఎంతగా అంటే ఆదం-అవ్వలాగా, పార్వతి-పరమేశ్వరుల్లాగ. నిజానికి స్త్రీ లేనిదే పురుషుడు లేడు. పురుషుడు లేనిదే స్త్రీ లేదు. వీరిద్దరి మధ్య దేవుడు చేసిన మ్యాజిక్ ప్రధానంగా ఆకర్షణ. అవునా? కాదా?

ఉదాహరణకు పెళ్ళి చూపుల పేరుతో అమ్మాయిలు-అబ్బాయిలు ఒకరినొకరు చూసుకోవడం, పరస్పరం నచ్చితే పెళ్ళికి అంగీకరించడం జరుగుతుంది. ఈ స్వల్ప వ్యవధిలో వారిరువురు చూసుకునేది ఫిజికల్ అప్పియరెన్స్ మాత్రమే. అంతేకాని ఒకరినొకరు అర్థం చేసుకోలేరు కదా! కనుక ఇక్కడ ఇరువురు స్త్రీ పురుషులను కలిపేది ఆకర్షణ. అనంతరం జీవితం అనే నావ బయలు దేరినపుడు భార్య చుక్కానిగా పనిచేస్తుంది. క్రమేపి నీళ్ళు భూమిలో ఇంకినట్లు ఇరువురు కలిసి పోతారు. ఇది సృష్టి యొక్క బ్యాలెన్స్ థియరీ.

మరినేడు ఈ బ్యాలెన్స్ తప్పుతుందా? స్త్రీని బతకనివ్వరా? సృష్టికి ప్రతిసృష్టి చేసే స్త్రీ ప్రాణమే ప్రమాదంలో పడిందా? అవును ఇది నిజం. నిన్నటి ఒక కాలేజి ఘటన గమనించండి. దారుణంగా వీడియోలు తీసి రూపాయిల లెక్కన అమ్మేయడం మనిషి తను కూర్చున్న కొమ్మని తానే నరుక్కోవడం లాంటిది. ఈ పనిచేసిన వారెవ్వరైనా అమ్మ కడుపు నుండి వచ్చా మన్న విషయాన్ని ఒక్క క్షణం గుర్తు తెచ్చుకుంటే ఇలాంటి ఘోరం జరగదు. నేడు మనిషి దాదాపుగా ఒక వికృతానికి చేరాడు. అది ఒక సరిదిద్దలేని స్థాయికి చేరిపోయింది. ఇలాంటి ఘటనలపై కమిటీలు, కమిషన్లు వేసినా అవి తాత్కాలికంగా కన్నీళ్ళు తుడవడానికి మాత్రమే పనికి వస్తాయి. కానీ ప్రకృతి చూస్తూ ఊరు కోదు. ఉపద్రవాలు తెచ్చి ఉసురుతీస్తుంది. మొన్నటి కరోనా, నిన్నటి నీటి వరదలే దీనికి సాక్ష్యం. ఇంత పెద్ద భయోత్పాతాలు వస్తేకాని మనిషి భయపడట్లేదు. ఇక్కడ విచిత్రం ఏంటంటే మనిషి వీటిని ఇంకా అర్థం చేసు కోవడం లేదు.

మొన్న కలకత్తా లేడీ డాక్టర్ పై జరిగిన దారుణం. దీనితో వంగదేశం అతలాకుతలం అయింది. 'ప్లీజ్ మమ్మల్ని బతకనివ్వండి' అంటూ దీనంగా వేడుకోవలసిన పరిస్థితి. అంతేకాదు, తెగించి పోరాడవలసిన సమయమిది. జైనమతంలో వర్ధమాన మహావీరుడు ఇలా అంటాడు. 'నీవు చూసే చూపులోనే మంచి-చెడు రెండూ ఉంటాయి. అది చూసే నీకు తెలుసు, అలానే ఆ చూపులను అనుభవించే ఎదుటివారికీ తెలుసు''. స్త్రీని దేవతగా చూసే మన సంస్కృతికి నేడు ప్రమాదం ఏర్పడింది. ప్రతిజ్ఞలో మనం భారతదేశం నా మాతృభూమి అని రాసుకున్నాం గాని పితృభూమి అని రాసుకోలేదు. నేటి ఈ విపత్తుకి పాశ్చాత్య సంస్కృతి కారణమా? విచ్చలవిడి సామాజిక మాధ్యమాలు ప్రభావమా?

సింధూ నాగరికతలో స్త్రీని అమ్మతల్లిగా, జగజ్జననిగా, ప్రకృతి మాతగా కొలిచాం. స్త్రీ పురుషులిరువురిని సమానంగా చూశాం. ఒకరి స్వేచ్ఛలో మరొకరు చొరబడలేదు. అదొక సత్తెకాలం. కానీ నేడు స్త్రీ స్వేచ్ఛను కోరుకోవడం ప్రశ్నార్థకమౌతోంది. 'న స్త్రీ స్వతంత్ర మర్హతి' అన్న మను వాదపు భావజాలం పైకి కనిపించదు కాని లోన ఉండేది మాత్రం అదే. స్త్రీకి తోడు పురుషుడు, పురుషుడికి తోడు స్త్రీనే తప్ప బిడ్డలు కాదు. ఈ థియరీ జీవితపు చిట్టచివరి అంచులవర కన్నది చాలామంది నేడు మరచిపోతున్నారు.

నేడు బాగా చర్చ జరుగుతున్న సనాతన ధర్మంలో స్త్రీ పాత్ర ఏమిటో తెలుసా? యజుర్వేదంలోని పదవశ్లోకం ప్రకారం స్త్రీలు పరాక్రమవంతులుగా ఉండాలి. అధర్వణ వేదంలోని పదునాలుగవ శ్లోకం ప్రకారం స్త్రీలు వివిధ రంగాలలో రాణించి కీర్తిని సంపాదించుకోవాలి. అలానే తండ్రి ఆస్తిపై కుమారుడితో సమానమయిన హక్కు స్త్రీలకుండాలి అంటోంది రుగ్వేదంలోని మూడవ సూక్తి. ఇక యజుర్వేదంలోని పదహారవ సూక్తి మహిళలు యుద్ధాల్లో పాల్గొనాలి అని చెప్పింది. అధర్వణ వేదంలోని తొమ్మిదవ శ్లోకం స్త్రీలు రథాలపై ప్రయాణించాలి అని పేర్కొంది. ఇవన్నీ స్త్రీ గౌరవాన్ని ఇనుమడింపజేసేవే. అందుకనే అన్నారు **'యత్ర నార్యస్తు పూజ్యంతే రమన్తే తత్ర దేవతాః'**

జిజియా బాయి లేకపోతే శివాజీ ఉన్నారా? ఇక్కడ స్త్రీ శివాజీకి తల్లిగా గుర్తింపు పొందింది. అంతేకాదు ఆమె ఒక తండ్రికి కుమార్తె కూడా. ఒక అన్నకు చెల్లెలు కూడా. మరికొందరికి ఆమె స్నేహితురాలు కూడా. ఆలాగే మనవళ్ళకు కథలు చెప్పే నానమ్మ, అమ్మమ్మ కూడా. ఒక కుటుంబ బంధంలో స్త్రీ విలువ ఎంతలా ముడిపడి ఉందో మనకు తెలుస్తుంది.



బాల్యంలో నా గురువు ఒక స్త్రీ. ఆమె పాఠశాలలో పనిచేస్తూ, ముగ్గురు పిల్లల భారాన్ని మోస్తూ భర్త, అత్త-మామలను చూసుకుంటూ తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూసిందామె. ఎక్కడ కూడా ఆవిడ సహన మనే ఆయుధాన్ని కోల్పోలేదు. అందుకనే అంటారేమో భార్యాభర్తల్లో ముందుగా భర్త కాలం చేయాలి అని. ఎందుకంటే భార్య కాలం చేసి భర్త మిగిలితే అతని జీవితం అడవితో సమానం.

పంతొమ్మిదో శతాబ్దిలో స్త్రీల హక్కుల పునరుద్ధరణకు రాజారామ్మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, పండిత రమాబాయి పోరాటాలు చేయగా, మన తెలుగునాట కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడులు లాంటివారు ఉద్యమించారు. ఫలితంగా స్త్రీల జీవితాల్లో పలు మార్పులు సంభవించాయి.

అయినా నేటికీ స్త్రీ జీవితం అపాయంలోనే ఉన్నది. శరీరాన్ని దాటుకొని మనసుని చూసే రోజు కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి. ప్రకృతి ధర్మానికి, మానవ జాతి సుదీర్ఘ ప్రయాణానికి ఇద్దరూ అవసరం అన్న నగ్న సత్యాన్ని సమాజం ఎందుకు గుర్తించడం లేదన్నది నేటి అతిపెద్ద ప్రశ్న. నేడు మన దేశంలోని చాలా రాష్ట్రాల్లో స్త్రీ-పురుష నిష్పత్తిలో నేడు స్త్రీల నిష్పత్తి చాలా తక్కువగా ఉన్నది. "అమ్మయ్య, మా అబ్బాయికి ఒక అమ్మాయి (కోడలు) దొరికింది. ఈ జీవితానికిది చాలు దేవుడా అంటూ అత్తమామలు చెప్పుకునే రోజు దగ్గరలోనే ఉందనిపిస్తున్నది. స్త్రీల అసమానతతో నేటి సమాజం సృష్టికి విరుద్ధంగా ప్రయాణం కొనసాగిస్తున్నది. ఇది మంచిది కాదు.

వరంగల్ గడ్డపై రాణీ రుద్రమ, పలనాటి గడ్డపై నాయకురాలు నాగమ్మ, కోనసీమ గడ్డపై డొక్కా సీతమ్మ, ఉత్తరాంధ్ర గడ్డపై పూసుమాను గున్నమ్మ, పాపన్నపేట రాణీ శంకరమ్మ వీరందరూ, వీరందరూ ప్రజల హృదయాలను గెలిచిన మహిళామణులు. మహిళలకు ఆలనా తెలుసు, పాలనా తెలుసు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవమే లేదు. ఆ మాటకి వస్తే అసలు సృష్టే లేదు. మానవత్వం మంట కలుస్తున్న రోజుల్లో, దినదిన గండాల దాష్టికాల నడుమ ఓ మహిళా! నీవు మేల్కొనాలి, నీ నడక మార్చుకోవాలి, నీవు మారాలి రుద్రమగా, అసురుల పాలిట అపరకాళిగా! లేకపోతే నీ మనుగడకే ప్రమాదం. తద్వారా మానవజాతే అంతం.

బైబిల్‌లోని ఆదికాండము 2:20 ఇలా చెబుతుంది "పురుషునికి సాటి అయిన సహాయము స్త్రీ మాత్రమే. అందుకే దేవుడు పురుషునికి తోడుగా స్త్రీని సృష్టించాడు. అంతేగాని ఇంకో పురుషుడిని సృష్టించలేదు". కనుకనే ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలుంటారు. కనుకనే కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత..., క్షమయా ధరిత్రీ' అన్నారు. కనుకనే ప్రతి ఒక్కరి జీవితం స్త్రీతోనే ప్రారంభ మవుతుంది.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## పోటీ పరీక్షల ప్రత్యేకం

## APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

1. ఇటీవల వార్తల్లో కనిపించిన "సందేహాస్పద ఓటరు" లేదా "D-ఓటర్" అనే పదం ప్రధానంగా ఏ ఈశాన్య రాష్ట్రంలో ఉపయోగించబడింది?
A అస్సాం B నాగాలాండ్
C మణిపూర్ D మిజోరం

2. 61వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ విజేత ఎవరు?
A నీలాష్ సాహా B సూర్య శేఖర్
C కార్తీక్ వెంకటరామన్ D విక్రాంత్ సింగ్

3. ఏటా ఏ రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటారు?
A 27 ఆగస్టు B 28 ఆగస్టు
C 29 ఆగష్టు D 30 ఆగస్టు

4. అండర్-17 వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024 ఎక్కడ జరిగింది?
A టోక్యో, జపాన్ B అమ్మన్, జోర్డాన్
C బీజింగ్, చైనా D న్యూఢిల్లీ, భారతదేశం

5. మీథేన్ ఉద్గారాలను తెలుసుకోవడానికి టానేజర్-1 ఉపగ్రహాన్ని ఏ అంతరిక్ష సంస్థ ప్రయోగించింది?
A. ISRO B. ESA
C. CNSA D. NASA

6. ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన BioE3 పాలసీ యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
A. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి
B. అధిక-పనితీరు గల బయోమాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించడానికి
C. బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి
D. సేంద్రీయ వ్యవసాయాన్ని మెరుగుపరచడానికి

7. ఇటీవల వార్తల్లో చూసిన విజ్ఞాన్ ధార పథకం నిర్వహణ బాధ్యత ఏ శాఖపై ఉంది?
A. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ
B. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ C.డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్
D. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

8. కింది వారిలో ఎవరు BSF (సరిహద్దు భద్రతా దళం) DG గా నియమితులయ్యారు?
A. దల్జిత్ సింగ్ చౌదరి B. సురేష్ మిట్టల్
C. ఆర్‌కె బన్సాల్ D. సతీష్ కుమార్

9. వ్యర్థ పదార్థాల నిర్వహణలో విఫలమైనందుకు కింది వాటిలో ఏ రాష్ట్రానికి NGT (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) రూ. 1000 కోట్ల జరిమానా విధించింది?
A. పంజాబ్ B. కేరళ
C. బీహార్ D. అస్సాం

10. కింది వాటిలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మహిళల వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచింది?
A. బీహార్ B. పంజాబ్
C. హర్యానా D. హిమాచల్ ప్రదేశ్

11. కాగిత రహిత కౌన్సిల్ సమావేశాల కోసం కింది ఏ రాష్ట్రాల్లో ఈ-క్యాబినెట్ విధానం అమలు చేయబడుతుంది?
A. ఆంధ్రప్రదేశ్ B. తమిళనాడు
C. రాజస్థాన్ D. మధ్యప్రదేశ్

12. కింది వాటిలో ఏ నగరాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ "GST భవన్"ను ప్రారంభించారు?
A. జైసల్మేర్ B. జైపూర్
C. భువనేశ్వర్ D. ఉదయపూర్

13. విద్యా మంత్రిత్వ శాఖ ఈ క్రింది వాటిలో దేని సహకారంతో "సప్నో కి ఉడాన్" అనే ఈ-మ్యాగజైన్‌ను ప్రారంభించింది?
A. నీతి ఆయోగ్ B. ఎన్‌సిఇఆర్‌టి
C. గూగుల్ D. మైక్రోసాఫ్ట్

14. ఇటీవల విడుదలైన NSO (నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్) నివేదిక ప్రకారం, దేశంలోని బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన మొత్తం సొమ్ములో మహిళల వాటాఎంత?
A. 29 % B. 34 % C. 21 % D. 24 %

15. కింది వాటిలో ఏ రాష్ట్రంలో ముఖ్యమంత్రి బాలల పౌష్టికాహార పథకం ప్రారంభించబడింది?
A. హిమాచల్ ప్రదేశ్ B. పంజాబ్
C. తెలంగాణ D. తమిళనాడు

జవాబులు: 1) A 2)C 3)C 4)B 5)D 6)B 7)D 8)A 9)A 10)D 11)A 12)D 13)B 14)C 15)A



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

# ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించండి

## – సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, నాణ్యతగా పరిష్కకరించి ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధిలు పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పాల్గొని డివిజన్ నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ మేరకు అధికారులందరూ సిరియస్ తీసుకొని గత స్పందన లాగిన్ ఐడిలతోనే ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన హనుమంతుకు



సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

సంబంధించి సర్వే నెం. 85ఏలో 1.37, 9ఏలో 2.21ఎకరాల భూమి ఉన్నది, ప్రస్తుతం సదరు భూమి ఆన్‌లైన్‌లో వేరే వారి పేరు నమోదైనది విచారణ చేసి నా యొక్క పేరు నమోదు చేయాలని అర్జీ సమర్పించారు. ఆదోని మండలం కల్లుబావి గ్రామానికి చెందిన మల్లయ్యకు సంబంధించి సర్వే నెం.200లో 0.77సెంట్ల భూమి ఉండగా, వారసత్వంగా నాకు రావాల్సిన 0.20 భూమి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన దేవమ్మకు సంబంధించి సర్వేనెం.589హెచ్–1పైకి 0.25సెంట్ల భూమి మృతి చెందిన నా యొక్క భర్త పేరు మీద పట్టాదారు పాస్‌పుస్తకం కలిగి ఉన్నది. ప్రస్తుతం సదరు భూమిలో ఆన్‌లైన్‌లో వేరేవారి పేరు నమోదైంది. అధికారులు స్పందించి విచారణ చేసి ఆన్‌లైన్ మా యొక్క పేరు నమోదు చేయాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసురాజు, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సత్యవతి, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవి కుమార్, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రవి కుమార్, ఆర్టీఓ నాగేంద్ర, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో జేసీ కుటుంబం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దర్శించుకున్నారు. దర్శనార్థమై తండ్రి జేసీ ప్రభాకర్ రెడ్డితో కలసి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వారికి అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం వల్లించగా.. అధికారులు శేషవస్త్రం,లడ్డూ ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.



ఆలయ రాజగోపురం వద్ద జేసీ కుటుంబం

# బసలదొడ్డిలో శతాధిక వృద్ధురాలు మృతి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదోడ్డి గ్రామంలో బోయ బుడ్డా నారాయణమ్మ వయస్సు ( 100)సంవత్సరాలు శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో సోమవారం ఉదయం 9 గంటల సమయంలో తన స్వగృహంలో మృతి చెందిన ట్లు అమె పెద్దకుమారుడు వైసిపి నాయకుడు బుడ్డ శ్రీ రాములు. అమె కోడలు బసలదోడ్డి గ్రామసర్పంచ్ రాలు బుడ్డ అంజినమ్మలు సోమవారం విలేకరులకు తెలిపారు. అలాగే మృతురాలుకు 8మంది కుమారులు 8 మంది కోడళు ్ల.కుమార్తెలు మనవళ్ళు మునిమనవళ్ళు . మనువ రాళ్ళు మొత్తం కలిపి 60మంది కి పైగా ఉన్నారని వారు తెలిపారు. బుడ్డా నారాయణ మ్మ మరణవార్త విన్న పలువురు మండల వైసిపి నాయకులు. కార్యకర్తలు బసలదోడ్డి గ్రామానికి చేరుకొని బుడ్డ నారాయణమ్మ మృతి దేహాన్ని సందర్శించి పూలమాల వేసి తమ తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మిట్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన గణేశ్ ఉత్సవ మండలి వినాయక నిమజ్జన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ గత మూడురోజులుగా భక్తి శ్రద్ధలతో పూజలు చేసి వినాయకుని ఆశీస్సులతో నిమజ్జనం తరుణంలో విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని కోరుకున్నారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం నాగమహేశ్వరరెడ్డి, రవి, శేఖర్‌రెడ్డి, అడ్వకేట్ ప్రసాద్, అశోక్‌కుమార్, మల్లిఖార్జున, పృధ్విరాజ్ యాదవ్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.



వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఫయాజ్

# బోన్లు ఏర్పాటు చేసి చిరుతలను బంధించాలి

## -వాల్మీకి బోయ సంఘం స్టేట్ జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు శివారు ప్రాంతాల్లో చిరుత పులులు సంచరిస్తున్నాయని, బోన్లు ఏర్పాటు చేసి వాటిని బంధించాలని వాల్మీకి బోయ సంఘం స్టేట్ జాయింట్ సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున డిమాండ్ చేశారు. శివారు ప్రాంతాల్లో తరచూ చిరుతల సంచారంతో ప్రజలు తీవ్ర భయాందోళనకుగురవుతున్నారన్నారు. ఇళ్లల్లో పెంచుకునే కుక్కల్ని సైతం లోపలికి వచ్చి చంపివేస్తున్నాయని పేర్కొన్నారు. ఆదివారం రాత్రి 10 గంటలకు ఏరియాలో చిరుత పులి సంచరిస్తుందని దాన్ని పాద ముద్రలను గుర్తించినట్లు తెలిపారు. గతంలో ఇంటిలోనికి వచ్చి కుక్కని చంపినప్పుడు అటవీశాఖ అధికారులు సిబ్బందితో పది రోజులు హడావుడి చేశారే తప్ప సమస్యను పరిష్కరించలేదన్నారు. అటవీ ప్రాంతం కావడంతో వన్య మృగాలు సంచరిస్తుంటాయని



అటవీ శాఖ అధికారులు తేలిగ్గా కొట్టి వేయడం సరికాదన్నారు. ప్రజలు ప్రాణాలు ముఖ్యం కాదా ఈ ప్రాంతంలో ప్రజలు నివసించకుండా గృహాలు ఖాళీ చేసి వెళ్లాలా అని ఆయన ప్రశ్నించారు. ఏదైనా ప్రాణ నష్టం జరగకముందే అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి తగు చర్యలు చేపట్టాలన్నారు.

# గురువా.. దొంగలు దొరికారు..!!

- ★ జిఆర్‌పి పథకాల్లో కాఫర్, యంత్రాలు చోరీ
- ★ రెండునెలలకు పట్టుబడ్డ దొంగలు
- ★ దొంగలు ముగ్గురూ మహారాష్ట్ర ప్రాంతాల వారే
- ★ రూ. 9 లక్షలతో , మినీ లారీ. 25 కిలోల కాఫర్ స్వాధీనం
- ★ ముగ్గురు దొంగలకు రిమాండ్

**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గురు రాఘవేంద్ర మీ పేరున రైతులకు సాగునీరు అందిస్తున్న ఎత్తిపోతల పథకాల్లో గత రెండు నెలల క్రితం దొంగలు పడి విలువైన రాగి వైరు, సామాగ్రి దొంగలించుకు వెళ్లారు. ఆ దొంగల భరతం పట్టారు మన జిల్లా పోలీసులు.. జిల్లా పోలీస బాస్ బిందు మాదవ్ ఆదేశాలతో కదిలిన స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, క్రైంపార్టీ సిఐ శేషయ్య, సైబర్‌సెల్ సిఐ శ్రీనివాసులు బృందం ఎంతో చాకచక్యంగా విచారణ చేపట్టి దొంగలందరూ మహారాష్ట్ర వాసులుగా గుర్తించారు. తీగలాగి డొంక కదిలించారు. దీంతో మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో జిఆర్‌పి ఎత్తిపోతల పథకాలలో లక్షల విలువ చేసే విద్యుత్ కాఫర్‌వైరు విలవైన సామాగ్రీ దొంగ లించిన దొంగల గుట్టు రట్టు విప్పారు. ఎట్టకేలకు తెలంగాణ ఆంధ్ర సరిహద్దులో సోమవారం దొంగలను పట్టుకున్నారు. ఈ వివరాలు అన్నీ ఆదోని డిఎస్‌పి శ్రీనివాస ఆచార్ ఇలా విలేఖర్లకు వివరించారు. . గత రెండు నెలల క్రితం మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో అన్నదాతలకు సాగునీరు అందించేందకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుండి రాగితీగలు , ఎర్త్ పేట్లు, తదితర విలువైన వస్తువులతో పాటు పంప్‌హౌస్‌లలో మోటారు



విలేఖర్ల సమావేశంలో డిఎస్‌పి, సిఐలు

సామాగ్రి అపహారించుకు పోయినట్టు జిఆర్‌పి అధికారులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. దొంగల కదలికలకు ఓ బృందాన్ని ఏర్పాటుతో పని తొందరగా బయటపడిందన్నారు. వారు సోమవారం దొంగల మొబైల్ లోకేషన్ ఆదారంగా నందవరం మండలం నాగులదిన్నె వంతెన మీదుగా రాష్ట్ర సరిహద్దులోకి ప్రవేశిస్తున్న సమాచారంతో ఎమ్మిగనూరు రూరల్ సిఐ విక్రమసింహ తన బృందం చేత కాపుకాసి దొంగలముఠాను పట్టుకున్నారు. వారిది మహారాష్ట్ర లోని బీడ్ జిల్లా మజల్గావ్‌షట్రూడ్ తాలూక సింద్‌వాడి గ్రామానికి చెందిన కరణ్‌సరవడి, ఫర్బాని జిల్లాకు చెందిన జహీర్, ఖాదరాబాద్‌కు చెందిన కరీముద్దీన్ లనే మగ్గురు దొంగలతో పాటు వారు దొంగలించే సామాగ్రీ ఎత్తుకుని వెల్లే మినీ లారీతో పాటు వారి వద్ద ఉన్న 9 లక్షల రూపాయలను, 25 కేజిల కాఫర్‌వైర్‌ను స్వాదీనం చేసుకున్నట్లు విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. వీరు మరింతగా రాయలసీమ ప్రాంతాల్లో ఇలాంటి



పట్టుబడ్డ దొంగలు

దొంగతనాలకు పాల్పడినట్టు తెలియవచ్చిందన్నారు. వీరి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వివరించారు. పట్టుబడిన దొంగలను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**గత ఏడాది ఏపిఎస్ ఐడిసి పథకాల్లో చోరి ..**

రైతులకు సక్రమంగా సాగునీరు అంది పంటలు పండుతున్నాయి అనే సమయంలో ఇలాంటి దొంగలు పడటం సర్వ సాదారణంగా జరుగుతూనే వస్తుంది ఎక్కడో ఓచోట ఇలా దొంగలు పడటు విద్యుత్ కాఫర్ వైర్లు అపమారించుకు పోవడం పరపాటిగా మార్చుకున్నారు. నాడు పిర్యాదులు అందుకున్న పోలీసులు తూతూ మంత్రంగా విచారణలతో పట్టించుకోలేక పోయ్యారు . దీంతో నాటి దొంగలు బయట పడ్డారు కానీ ఈఏడాది జరిగిన చోరి సవాల్‌గా తీసుకున్న పోలీస్ యంత్రాంగానికి అన్నదాతలు దన్యవాదాలు తెలుపుతున్నారు.